డా॥ బి. వి. పట్టాభిరామ్

# ఎదగడానికి 7 మెట్లు 4



ఆత్మవిశ్వాసం

స్వయంకృషి

దేశభక్తి

ఆత్మాభిమానం

మనోబలం

పట్టుదల


క్రమశిక్షణ

## ఆత్మాభిమానం

ఎమెస్కో


390.912
పట్టాబి - ఎదగ
128596

# ఆత్మాభిమానం





ఎలాంటి పరిస్థితుల్లో కూడా మనిషి తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకూడదు  ఆత్మాభిమానంకలవారిని మాత్రమే సమాజం గౌరవిస్తుంది

వ్యాపార నిమిత్తం మనదేశం వచ్చి మనదేశం మొత్తం అక్రమించుకున్న ఆంగ్లేయులు ఆమె ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు  దానితో ఆమె భద్రకాళిలా తిరగబడింది  భారత ప్రధమ స్వాతంత్ర్య సంగ్రామానికి నాంది పలికింది ఆమె ఝాన్సీ లక్ష్మి బాయి.



1857 ప్రాంతం సిపాయిల తిరుగుబాటు జరిగింది అంగ్లేయులు అవమానభారంతో ఉన్నారు. భారతదేశం చెయ్యిజారిపోకుండా వీలైనన్ని దండయాత్రలు చేశారు ఒక మహిళ పాలిస్తున్న రాజ్యంపై వారి కన్నుపడింది ఆడదే కదా ఏం చెయ్యగలదు? అని దండయాత్ర చేశారు ఆ మహిళ ఒక్కసారిగా అపరదుర్గాదేవిలా ఉగ్రురాలై పోయింది స్వయంగా కత్తి పట్టుకుని, గుర్రంపై యుద్ధరంగంలో చొచ్చుకుపోయి శత్రువుల తలలు తెగ నరికింది ఆమెకు తోడు అంతవరకు ఎక్కడాలేని మహిళాసైన్యం కదం తొక్కారు శత్రువుల తలలు బంతుల్లా గాలిలో ఎగిరాయి దాంతో తెల్లదొరలు తోకముడిచి పారి పోయారు





ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మనూబాయి ఆమె 1835 నవంబరు 19వ తేదీన జన్మించింది తండ్రి మోరోపంత్, పీష్వారాజులకు సలహాదారుడిగా ఉండేవాడు కూతురుకు చిన్నప్పుడే ఆయన యుద్ధవిద్యలు నేర్పాడు



తల్లి భగీరథీబాయి మహా భక్తురాలు మనూబాయికి రామాయణం, మహాభారత, పురాణ గాధలు చెప్తూండేది తల్లి చెప్తూంటే ఆమె లీనమై ఆ పాత్రలలో ఊహించుకునేది



ఆ గాధలు ఆమె మనసులో గాఢంగా నాటుకుపోయాయి మనూబాయి నాలుగేళ్ళ వయసులో ఉండగా తల్లి మరణించింది అందుచేత తండ్రి ఆమెను అపురూపంగా పెంచేవారు


మనూ బాయికి పురాణాల్లో ఇష్టమైనపాత్ర రామాయణంలో సీతాదేవి ఒకరోజు తండ్రితో "నాన్నగారూ మగవాళ్ళు ఎత్తలేని శివధనస్సుని సీతాదేవి చిన్నప్పుడు ఎడమచేత్తో తీసి పక్కన పడేసింది కదా, అటువంటి సీత, లంకలో తనను బంధించిన రావణాసురుణ్ణి కుడిచేత్తో ఒక్కటిచ్చుకుంటే సరిపోయేది కదా" అని అడిగింది

ఆ ప్రశ్నకు తండ్రి సమాధానం చెప్పలేకపోయాడు




మనూబాయి మగవారితో సమానంగా గుర్రపు స్వారీ చేయటం, రైఫిల్ షూటింగ్ చేయటం తండ్రికి సంతోషం కలిగించినా, ఆమె దూకుడుతత్వానికి భయపడేవాడు

ఏడేళ్ళ వయసులో చిన్నారి మనూబాయిలో నాయకత్వ లక్షణాలు కొట్టొచ్చినట్లు కనపడేవి ఆమెతో గుర్రపు స్వారీ, చదువు ఇతర శిక్షణలు తీసుకునే రాజవంశ అబ్బాయిలు కూడా ఆమె మాట వినేవారు




మనూబాయికి 8 ఏళ్ళ వయస్సులో ఝాన్సీ దేశపు రాజు గంగాధరరావుతో వివాహమయింది.



ఆనాటి నుండి ఝాన్సీలక్ష్మీబాయిగా మారింది

ఆ రోజుల్లో బాల్య వివాహాలు తప్పనిసరి అలా చేసుకోకపోతే, మొగల్‌రాజ వంశీకులు పెళ్లికాని అమ్మాయిల్ని బలవంతంగా ఎత్తుకుపోయేవారు కానీ వారు పెళ్ళయిన హిందూ మహిళలను గౌరవించేవారు అందుకే ఆ రోజుల్లో చిన్నపిల్లలుగా ఉన్నప్పుడే వివాహంచేసేవారు


ఆ రోజుల్లో పెళ్ళయిన అమ్మాయిలు ఇంట్లోనే ఉండేవారు భర్త, అత్తమామలకు సేవచేస్తే చాలు




పెళ్ళయిన తరువాత ఝాన్సీ లక్ష్మీబాయి తన చదువు, విలువిద్య, గుర్రపుస్వారీ, కత్తిసాము విడిచిపెట్టలేదు

పైగా ఆమె పట్టపురాణి అన్ని విద్యల్లో ఆరితేరింది భర్త గంగాధరరావు కూడా ఆమె శౌర్యం, ధైర్య సాహసాలను చూసి నువ్వు తప్పక గొప్ప నేతవి కాగలవు, నీ నేతృత్వంలో ఝాన్సీ రాజ్యం సుఖంగా ఉండగలదు" అనేవాడు

ఆయన అన్నమాట అక్షరాలా జరిగింది




ఒకపక్క తెల్లవాళ్ళు మన సంస్థానాలను
కొల్లగొడుతూ రాజ్యాలను ఆక్రమిస్తున్నారు.
వాళ్ళకు మనవాళ్ళు కూడా
కొందరు సహాయం చేసేవారు
తెల్లదొరలు అన్యోన్యంగా పక్కపక్కనే ఉంటూ
రాజుల మధ్య చిచ్చుపెట్టేవారు
మొగల్ చక్రవర్తి గూఢచారుల సహాయంతో
హిందూ రాజులను అంతమొందించారు
చివరకు చివరి పీష్వాని కూడా గద్దె దింపారు
ఆపైన మొగల్ చక్రవర్తిని కూడా
నిర్లక్ష్యం చేయసాగారు



ఆరోజుల్లో లార్డ్ డల్హౌసీ బ్రిటీషు గవర్నర్ జనరల్‌గా ఉండేవాడు ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నట్లు నటిస్తూ మొత్తం భారతదేశమంతా తమ చేతుల్లోకి తీసుకునే పథకాలు తయారుచేశాడు. సహజంగా శాంతి ప్రియులైన భారతీయులు తమకు తెలియకుండానే బానిసలుగా మారిపోతుండేవారు.

డల్హౌసీ చివరకు ఝాన్సీని కూడా తమ ఆధీనంలోకి తీసుకుని గంగాధరరావుని నామమాత్రపు రాజుగా ఉంచారు

గంగాధరరావు రాజేకానీ, అధికారాలు లేవు. ఏ పని చెయ్యాలన్నా పైనుండి అనుమతి రావాల్సిందే. ఇవి చూసిన ఝాన్సీలక్ష్మీబాయి భరించలేకపోయింది. ఇంగ్లండు నుండి వచ్చిన ఒక పరాయివాడు మొగల్ రాజుల కాళ్ళ దగ్గర కూర్చుని వ్యాపారం చేసుకుంటామని అడిగి మూడు మడిగెలు తీసుకుని ఈనాడు కోట్లాది ఎకరాలకు అధిపతి అయ్యారంటే మనవాళ్ళు చేతగానివాళ్ళు కావడమే కదా" అని అనుకునేది



1851లో ఝాన్సీలక్ష్మీబాయికి కొడుకు పుట్టాడు. కానీ అనారోగ్యంతో బాల్యంలోనే మరణించాడు. భర్త గంగాధరరావుకు బెంగ పట్టుకుంది తనకి వారసుడు లేకపోతే, రాజ్యం ఆంగ్లేయులకు ఇచ్చివేయాలి

దత్తత చేసుకున్న వారికి పరిపాలన చేసే హక్కు ఉండదని బ్రిటీషువారు చట్టం తెచ్చారు అంతా వారిచేతిలోనే ఉంది కదా. వారేం అనుకుంటే అదే చట్టం ఆ రోజుల్లో

కష్టాలన్నీ కలిసొచ్చినట్లుగా ఒకపక్క ఆంగ్లేయుల ఒత్తిడి ఉండగా 1853 నవంబరు 21న గంగాధరరావు పిల్లలు లేరనే బెంగతో మరణించాడు




18 ఏళ్ళ ఝాన్సీలక్ష్మీబాయి ఏకాకి అయింది ఇదే అదను చూసి డల్హౌసీ పరిపాలన చేజిక్కించుకుని ఆమెకు ఒక విడిది ఇచ్చారు. ఆంగ్లేయుల కుట్రలు భరించలేకపోయింది

ఒకపక్క ఆక్రమణలు, మరోపక్క హిందూమతంలోని అమాయకులకు ఉద్యోగాలిచ్చి మతమార్పిడిలు చేస్తున్నారు డబ్బుకోసం, పదవులకోసం భారతప్రజలు దొరలకు అమ్ముడుపోవడం ఆమె భరించలేకపోయింది ఆమె ఆత్మాభిమానం దెబ్బతింది



ఝాన్సీ బాగా ఆలోచించింది దీనికి తిరుగుబాటే తగిన మార్గమని భావించింది అప్పటికే స్వాతంత్ర సమరంలో సభ్యులైన తాంతియతోపే, రఘునాధసింహ, జవహర్ సింహ వంటి ప్రముఖుల్ని కలిసింది. వారి సహాయంతో తిరుగుబాటు ప్రకటించింది ఝాన్సీ తన పోరాటం ప్రారంభించింది.

చదువులతల్లి సరస్వతిదేవి, ధనధాన్యదేవత లక్ష్మీదేవిల ఆసనమైన కమలం పుష్పాన్ని విప్లవ చిహ్నంగా నిర్ణయించారు గర్జన, భవాని, విద్యుల్లత అనే పేర్లను తమ ఫిరంగులకు పెట్టింది యుద్ధభేరి మ్రోగించింది. మగ సైన్యంతో సమానంగా ఆడసైన్యం తయారు చేసింది దానితో మగవారిలో కూడా పౌరుషం పెరిగింది అందరూ వీరసింహాల్లా రణరంగంలో విజృంభించారు.



దెబ్బతిన్న బెబ్బులి తిరగబడినట్లుగా ఆంగ్లేయులపై దండయాత్రచేసి, తలలు ఎగురకొట్టింది. మతపిచ్చగాళ్ళను మట్టుపెట్టింది  పురుషవేషం ధరించి ధైర్యంగా గుర్రాన్ని పరుగులు పెట్టిస్తూ తెల్లదొరలను చీల్చిచెండాడి బెంబేలెత్తిపోయేలా చేసింది. తెల్లవాళ్ళు తోకముడిచి వెనక్కి చూడకుండా పరుగెత్తేలా చేసింది. మహిళాలోకంలో ఒక చరిత్ర సృష్టించింది

సింహంతో సమానమై ధైర్యసాహసాలకు మారుపేరైన ఝాన్సీలక్ష్మీబాయి 1858 జూన్ 28న అంటే తన 23వ సంవత్సరంలో జరిగిన ఒక కుట్రలో వీరమరణం పొందింది

ఆమెతో చివరివరకు పోరాడిన డల్హౌసి “అటువంటి సాహసిని నేనెప్పుడూ చూడలేదు” అన్నాడు  అనాడు ఝాన్సీలక్ష్మీబాయి చేసిన తిరుగుబాటునే ఈరోజు మనం మొదటి స్వాతంత్ర్య సంగ్రామంగా స్మరించుకుంటున్నాం



ACC No 128596

## ఎదగడానికి ఏడుమెట్లు

ఎంత అందమైన బంగారు నగకైనా తయారీ సమయంలో కొలిమిలో కాలక తప్పదు. ఆపైన సుత్తి దెబ్బలు, సూది పొడుపులు కూడా తప్పవు. అప్పుడే అది అందమైన ఆభరణం అవుతుంది.

అదేవిధంగా బాలబాలికలు విజయం సాధించాలంటే ఏడు లక్షణాలు అలవాటు చేసుకోవాలి.

ఏ వ్యక్తికైనా విజయానికి మొదటి మెట్టు **క్రమశిక్షణ**. క్రమశిక్షణ కలవారు ఏ పనినైనా సాధించగలరు. దానికి తోడు **పట్టుదల** ఉంటే ఇక తిరుగులేదు.

విజయసాధనలో కొన్ని సమస్యలు తప్పవు. అదరక, బెదరక **మనోబలం**తో ముందుకు సాగాలి. కష్టాలు కలిగినప్పుడు ప్రయత్నం విరమించకూడదు. నిరుత్సాహపడకూడదు.

ఎన్ని అవాంతరాలు వచ్చినా **ఆత్మాభిమానం** వదలకూడదు. మన విలువలు కాపాడుకోవాలి.

మనదేశానికి మనమేం చెయ్యగలమో ఆలోచించి **దేశభక్తి**తో ముందుకు సాగిపోవాలి.

విజయం అనేది గమ్యంకాదు. అదొక నిరంతర ప్రయాణం.

అందుకే ప్రతిక్షణం **స్వయంకృషి**తో ఎవరికివారే ప్రేరణ కలిగించుకుంటూ సాగిపోవాలి.

విజయానికి చివరి మెట్టు అయిన **ఆత్మవిశ్వాసం** మీ వైఖరిగా మారి చివరకు విజయం సాధించగలరు. విజయం మీదే.



Edhagadaniki Edu metlu-4
**AATMABHIMANAM**
by
**Dr. B.V. Pattabhi Ram**

First Published in June, 2005
Artwork by **Srikhar**
Designed by **Purushoth Kumar**
Printed at **Sai Srinivasa Printers**, Hyd
Published by **EMESCO BOOKS**
Eluru Road, VIJAYAWADA-2
Ph : 0866- 257 7498

128596